| 30. | Andhra Bhoomi | 14 October 2009 |
|---|---|---|

ఆంధ్రభూమి

హైదరాబాద్

బుధవారం 14 అక్టోబర్ 2009

## వాతావరణ కాలుష్యంపై షార్టు ఫిల్మ్‌లు

ఖైరతాబాద్, అక్టోబర్ 13: మానవుడు తన మనుగడకి, అభివృద్ధికి సహజ వనరులను తమ ఇష్టానుసారంగా ఉపయోగిస్తున్నాడు. దీంతో వాతావరణానికి ఎనలేని ముప్పు ఏర్పడటమే కాక ముమ్ముందు మానవుని మనుగడకే ప్రమాదం ఏర్పడబోతోంది. దీనిని గుర్తించిన సెంటర్ ఫర్ మీడియా స్టడీ (సియంఎస్) వారు ప్రజలలో దీనిపై అవగాహన కల్పించే నిమిత్తం ప్రపంచవ్యాప్తంగా వాతావరణ కాలుష్యంపై నిర్వహించే తక్కువ వ్యవధి కలిగిన సినిమాలను స్ట్రీనింగ్ చేస్తున్నారు. వాటిలో ఎంపికైన వాటిని ఈనెల 27 నుండి 31 వరకు ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమంలోప్రదర్శించి అత్యుత్తమ సినిమాకు బహుమతి అందజేయ నున్నట్టు సియంఎస్ హైదరాబాద్ శాఖ మేనేజర్ ఇందిర సంపత్ తెలిపారు. ఇప్పటి వరకు 106 సినిమాలను స్క్రీనింగ్‌కు ఎంపిక చేశామని, వాటిలో 9 సినిమాలు దక్షణ భారతదేశం నుండి ఎంపిక చేశామని ఇందిర తెలిపారు. వాతావరణ కాలుష్యంపై అవగాహన ఉండి, ప్రజలకు మంచి సమాచారాన్ని అందించాలనే ఆసక్తి ఉన్న వారు షార్ట్ ఫిలింను తీసి జూబ్లీహిల్స్‌లో ఉన్న తమ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

14/09/09